ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 19 ఏప్రిల్ , 2026 | పేజీలు : 07

బాల్య వివాహాలను అరికట్టాలి- సబ్ కలెక్టర్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బాల్య వివాహాలు, అక్రమ దత్తత, బాలికలపై వేదింపులు అరికట్టాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేట్‌లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఐసీడీఎస్ మిర్యాలగూడ, దామరచర్ల సీడీపీవోలు రేఖల మమత, ఎన్.చంద్రకళలతో కలిసి బాల్య వివాహాలు, అక్రమ దత్తత, ఫోక్సో చట్టాలపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేయాలన్నారు. 18 ఏండ్లలోపు వివాహాలు చేస్తే చట్టరిత్యా నేరమన్నారు. ప్రభుత్వ అనమతి లేకుండా పిల్లలను అక్రమ దత్తతకు పాల్పడితే తల్లి దండ్రులపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వెంకన్న, రమణిమహేష్, హేమాదేవి, నాగమని, వాణి పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

మిల్లర్ల పెత్తనం సాగనివ్వం

రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ: ప్రభుత్వం రూపొందించిన వివిధాలా ప్రకారమే ధాన్యం సేకరణ జరగాలని, కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండరెడ్డి హెచ్చరించారు. ధాన్యం అమ్మిన తర్వాత రైతులు మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి, ఎస్ఎల్‌బీసీ మార్కెట్ యార్డ్‌లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ధాన్యపు రాశులు, తేమ, తాలు, తరుగు తదితర అంశాలను పరిశీలించి రైతులు, హమాలీలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని, రైతు మరియు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకే సంబంధం ఉంటుందని తెలిపారు. ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం డబ్బులు నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సూచించారు. క్వింటాల్‌కు ప్రభుత్వం నిర్ణయించిన రూ.45 మాత్రమే హమాలి చార్జీగా తీసుకోవాలని, అంతకుమించి వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తేమ, తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మిల్లర్లు తరుగు, తాలు, తూకం పేరుతో లారీలను ఆపుతూ, ఒక్కో లారీకి 10 క్వింటాళ్ల వరకు తరుగు తీస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మెంబర్ సెక్రటరీ గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, వై. అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లు మార్గదర్శకాలకు పూర్తి సహకారం అందించాలి

రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి అన్నారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు, మిల్లర్లు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు, ధాన్యం సేకరణ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ యాసంగిలో 5.58 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, మొత్తం 14లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా,ఇప్పటికే 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

మిల్లర్ల దోపిడీకి నిరసనగా అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై రైతుల రాస్తారోకో

తాలు, తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం

ప్రజాపక్షం/తిప్పర్తి : మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైస్ మిల్లర్లు కొత్త రకమైన దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ రైతులు శనివారం అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఎండ తీవ్రత మధ్య వాహనాలు భారీగా నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.రైతులు మాట్లాడుతూ నాణ్యత, తాలు, తరుగు పేర్లతో మిల్లర్లు అనవసరంగా కొర్రీలు పెడుతూ ప్రతి లారీ ధాన్యంపై 2 శాతం నుంచి 4 శాతం వరకు తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. తరుగు ఒప్పుకోకపోతే లారీలు వెనక్కి పంపిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తిప్పర్తి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు కూడా నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే పంట పండించేందుకు పెట్టిన ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు, ధాన్యం అమ్మే సమయంలో కూడా ఇలాంటి ఇబ్బందులు కలగడం అన్యాయమని అన్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని మిల్లర్ల దోపిడీని అరికట్టాలని, ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కారం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/నూతనకల్ : తహశీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనకల్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదా బైనామా దస్తావేజులు క్రమబద్ధీకరణ ఫైల్స్ అన్నింటిని పారదర్శకంగా పూర్తి చేయుటకు ప్రతి లబ్ధిదారుని ఫైలు సమగ్రంగా విచారణ చేసి భూభారతి చట్టం 2025 తదుపరి వచ్చిన జిఓల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సర్వే, సరిహద్దుల చట్టం, 1923 ప్రకారం రీ సర్వే మండలంలోని తొమ్మిది గ్రామాలలో నిర్వహిస్తున్నందున సీలింగ్ భూమిలో దీర్ఘకాలంగా అనుభవదారుగా ఉండి కొనుగోలు చేసిన రైతులందరికి పట్టాలు మంజూరి చేయుటకు ప్రభుత్వ ఆదేశముల ప్రకారం వెంటనే రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. శ్రీరామ ఎల్లమ్మ భర్త నర్సయ్య ఎర్రపహాడ్ గ్రామవాసి 2009లో సర్వే నంబర్ 92లో ఎకరం భూమిని కొనుగోలు చేసి సాదా బైనామా దస్తావేజు క్రమబద్ధీకరణ కొరకు 2020లో దరఖాస్తు చేసుకున్నారు. క్రమబద్ధీకరణ ఫైలు పెండింగ్‌లో ఉన్నందు వలన తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ని కలవగా వెంటనే ఆమె ఫైల్ ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయుటకు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సునీత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

హౌస్ లిస్టింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం జిల్లాలో జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా జడ్‌పిహెచ్‌ఎస్ నూతనకల్‌లో జరుగుతున్న మొదటి విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన హాజరై జనగణన నిర్వహించే ఎన్యూమరేటర్స్, సూపర్‌వైజర్స్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని తగు సూచనలు జారీ చేశారు. మొదట విడతగా హౌస్ లిస్టింగ్ చేయవల్సి ఉన్నందున ఏ ఒక్క గృహము కూడా వదిలి పెట్టకుండా ప్రతి వీధిలో ఆ చివరి నుండి ఈ చివరి వరకు మధ్యలో గృహాలను వదిలేయకుండా హౌస్ లిస్టింగ్ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. సిఎంఎంఎస్ పోర్టల్ నందు మొబైల్ అప్లికేషన్ ద్వారా పూర్తి చేయవలెనని కోరారు. తదుపరి ఆశా వర్కర్లతో మాట్లాడి గ్రామములో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామములో అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సునీత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు స్కీం ఆర్థిక బాసట : ఎస్పి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఎస్‌బిఐ బ్యాంక్ అకౌంట్ ఇన్సూరెన్స్ స్కీం బాధిత కుటుంబాలకు ఆర్థిక బాసటగా నిలుస్తుందని జిల్లా ఎస్పి కె. నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో నూతనకల్ పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో అకాలంగా మరణించిన కానిస్టేబుల్ సోమాని నాయక్ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ పోలీస్ సాలరీ ప్యాకెజీ ద్వారా రూ.1 కోటి చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పోలీసులకు ప్రత్యేక సాలరీ ప్యాకేజీ ఇవ్వడం అభినందనీయమన్నారు. పోలీసు సిబ్బంది మరణించిన క్రమంలో ఈ ప్యాకెజ్ అకౌంట్ ద్వారా రూ.1కోటి ఇన్సూరెన్స్ అందిస్తుందన్నారు. సిబ్బంది అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజుభార్గవి, డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్మ్‌డ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ మగ్దూం అలీ, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సాయిరాం, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ కోఆప్షన్ ఎన్నికకు 18 మంది దరఖాస్తు

ప్రజాపక్షం/నేరేడుచర్ల: నేరేడుచర్ల మున్సిపాలిటిలో కోఆప్షన్ ఎన్నికకు సంబంధించి మొత్తం 18 మంది దరఖాస్తు చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగ రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం కలిగినటు వంటి 11 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 6 గురు పురుషులు, ఐదుగురు స్త్రీలు ఉన్నారు. అల్ప సంఖ్యాక వర్గానికి సంబంధించి 7గురు దరఖాస్తు చేసుకోగా, వారిలో ముగ్గురు పురుషులు, నలుగురు స్త్రీలు దర ఖాస్తు చేసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించాలి

ప్రజాపక్షం/గరిడేపల్లి: 15 సంవత్సరాలలోపు బాలిక లకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటిరత్నం కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరో గ్యంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల గర్భా శయ క్యాన్సర్ రాకుండా కాపాడుతుందన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని తెలి పారు. హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సోమవారం ఉదయం 9 గంటలకు వ్యాక్సిన్ వేయించుకునే వారు వారి తల్లిదం డ్రులు తీసుకునిరావాలని కోరారు. డాక్టర్ నరేష్, కమ్యూనిటిహెల్త్ ఆఫీసర్ తీగల నర్సింహా, స్టాఫ్ నర్స్ యశోధ, ఎల్టి సురేష్, రేణుక పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు

ప్రజాపక్షం/గరిడేపల్లి: మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఇంప్రూవ్‌మెంట్, ఫెయిల్ ఐన విద్యార్థులకు ప్రత్యేక తర గతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రసన్న కుమారి తెలిపారు. శనివారం పాఠశాలలో ఆమె విలేక రులతో మాట్లాడుతూ విద్యాశాఖ అధికారి నవీన్ నికో లస్, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారి అదేశాల మేరకు ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థుల సందేహాలను తీర్చడమే కాకుండా, మార్కులు వచ్చేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యా ర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మజ్జిగ కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/నేరేడుచర్ల: మున్సిపాలిటిలోని జాన్‌ప హడ్ రోడ్డులో జగిని క్లాత్ స్టోర్స్ అధినేత జగిని సురేష్ శనివారం ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండలు బాగా ఉంటున్న నేపథ్యంలో మజ్జిగ పంపిణీ ద్వారా పలువురు సేద తీరుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రామ్మోహన్‌రావు, కొణతం నారాయణరెడ్డి, ఉప్పల కృపాకర్, మాశెట్టి మోహన్, వెంపటి వెంకన్న, గెల్లి శ్రీనివాసరావు, సోమశేఖర్ పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/నేరేడుచర్ల: మే1వ తేదీన జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు దూళిపాల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నేరేడుచర్ల పట్ట ణంలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా మే 1వ తేదీన మేడే ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరు పుకుంటారని , 8 గంటల పని దినాలు సాధించు కున్న రోజు మేడే అన్నారు. కాని దేశంలో ఇటీవల కాలంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం మళ్లి 10 గంటల పని దినాన్ని అమలు చేస్తున్నదని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులను హరించి వేశారని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులు

ఐక్యమై కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభు త్వాన్ని గద్దె దించిన రోజునే కార్మికులకు నిజమైన మేడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, చిలకరాజు శ్రీను, పరికె భరత్, శీలం రాంబాబు పాల్గొన్నారు.

కత్రం చారిట్రబుల్ పౌండేషన్ కబడ్డీ లీగ్ విజేతగా గోల్‌తండా

ప్రజాపక్షం/అనంతగిరి: కత్రం చారిట్రబుల్ పౌండే షన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కత్రం కబడ్డీ లీగ్ మండల స్థాయి పోటీలు రసవత్తరంగా సాగుతు న్నాయి. తొలి విడత పోటీల్లో అనంతగిరి మండల విజేతగా గోల్‌తండా నిలిచింది. ఖానాపురం గ్రామంలో నిర్వహించిన అనంతగిరి మండల పోటీల్లో ఖానాపురం, గోల్‌తండడా గ్రామం విజేతగా నిలిచింది. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకా రులను కోదాడ నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈనెల 20,21 తేదీలలో నడి గూడెం, మోతె మండలాల పోటీలు నిర్వహిస్తారు. అలాగే 24, 25 తేదీలో ముసగాల, చిలుకూరు మండలాల పోటీలు నిర్వహిస్తారు. మండల స్థాయి పోటీలు ముగిసిన వెంటనే 14 జట్లతో మే 4, 5 తేదీల్లో కోదాడ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వ హించనున్నట్లు కత్రం చారిట్రబుల్ పౌండేషన్ కన్వీ నర్ ముడియాల సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఖానాపురం సర్పంచ్ లాజర్, ఉప సర్పంచ్ జగ్గయ్య, కాంగ్రెస్ నాయకులు రఘు, టిడిపి నాయకులు చాపల శ్రీను, సుంకరి పుల్లారావు, కబడ్డీ కోచ్ వేనే పల్లి శ్రీనివాసరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాముడిపై ప్రకాశ్‌రాజ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

ప్రజాపక్షం/పాలకవీడు: హిందువుల దేవుడిగా కొలిచే రాముడిపై చలనచిత్ర నటుడు ప్రకాశ్‌రాజ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలే కరులతో మాట్లాడుతూ దేవుడు అనేది మతం అనేది వ్యక్తిగత విషయమని, ఏ మతాన్ని ఏ దేవుడిని విమ ర్శించే హక్కు ఎవరికి లేదని ప్రజలు తమకు నచ్చిన దేవున్ని ఆరాధిస్తారని అది వారి హక్కు అని ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాచుర్యం పొంది భారతీయుల ఆరాధ్యదైవమైన రాముడు పట్ల వెకిలి మాటలు మాట్లాడటం సరికాదని రాముడు వలసవాది అని రావణాసురిడితోటలో పండ్లు దొంగలించాడని ఇంత దిగజారుడు స్థాయి మాటలు మాట్లాడటం తగదని అన్నారు. రాముడిపై ఇలాంటి మాట్లాడిన ప్రకాశ్‌రా జ్‌ను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్క ప్రకాశ్‌రాజ్‌ను మాత్రము పరమత సహనం కోల్పోయి మతాల మధ్య వైరుద్యాలు పెంచి మతాన్ని రాజకీయం కోసం వాడుకునే ప్రతి ఒక్కరిని సమాజం దూరంగా ఉంచాలని కోరారు.

నూతన డిఐఇఒగా సులోచన రాణి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా బి. సులో చన రాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆమె ప్రస్తుతం పనిచే స్తున్న డిఐఈఓ భాను నాయక్ నుండి బాధ్యతలను స్వీకరించారు. ఈమె గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా □ల్లా ప్రభుత్వ జూనియర్ కళాశా లలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ పదోన్నతిపై సూర్యా పేట డిఐఈఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో అందరూ ప్రిన్సిపాల్స్, సిబ్బంది సహకారంతో ఇంటర్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ, కళాశాలల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం ఇంకా అడ్మిషన్లు పెంచుటకు, అత్యధిక ఫలితాలు సాధించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సంద ర్భంగా ఆమెను పలు కళాశాలల ప్రిన్సి పాల్స్, లెక్చరర్స్, ఆయా సంఘాల నాయ కులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలి కారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భానునాయక్, రాజమోహన్, రమణారెడ్డి, యాదయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత

ప్రజాపక్షం/చండూరుః చండూరు మండలం పుల్లెంల గ్రామంలోని ఉపాధి హామీ పనిచేసే కూలీ లకు శనివారం గ్రామ సర్పంచ్ ముక్కాంల వెంకన్న ఓఆర్ఎస్ ప్యాకెట్లు , చల్లని మంచినీరును అందజే శారు. ఉపసర్పంచ్ సిహెచ్ ఈషయ్య , పంచాయితీ కార్యదర్శి ప్రభు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పోషణ లోపం ఉండొద్దు

ప్రజాపక్షం/నేరేడుచర్ల: పిల్లలకు పోషణ లోపం లేకుండా చూసు కోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శని వారం నేరేడుచర్ల మండలం పులగంబండా తండా, ముసి ఒడ్డు తండా అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా పిల్లలతో బొమ్మల తయారి, వేస్ట్ మెటి రియలతో బొమ్మలు చేయించారు. అనంతరం చిరుధాన్యాల ప్రాముఖ్యతపై వివరించి, పిల్లలకు లోప పోషణ రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగనతండా ఉపాధ్యాయులు జమీల, ఎఎన్ఎంలు జానమ్మ, స్వరూప, అంగన్ వాడీ టీచర్లు శాంతి, సైదమ్మ, ఆశ కార్యకర్త జ్యోతి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

డేటాను సక్రమంగా సేకరించాలి

ప్రజాపక్షం/అర్వపల్లి : గృహ గణన కార్యక్రమంలో భాగంగా ఏన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి గృహ గణన కార్యక్రమంలో భాగంగా వివరాలను నమోదు చేయాలని మండల తహశీల్దార్ బి. శ్రీకాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గృహ గణన శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యా యులకు ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి డేటాను సేకరించాలని స్వయంగా నమోదు చేసుకున్న వారి వివరాలు నిర్ధారించాలన్నారు. అధికారిక పోర్టల్ ద్వారా వారు వివ రాలను నమోదు చేయనట్లుగా తెలియజేశారు. మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాల నాయక్, ఆర్‌పిలు సైదులు, సత్యనారాయణ, సూప ర్‌వైజర్లు ఎల్లయ్య, సైదులు, మధుకర్, శ్రీనయ్య, వివిధ పాఠశాల లకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ ఆర్‌జెసి ఎంట్రెన్స్ పరీక్ష లకు ఈనెల 19 నుండి ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. శని వారం పట్టణంలో ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఈ పాలిటెక్నిక్ కోచింగ్‌కు అర్హులని ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ ఉపయో గించుకోవాలని తెలిపారు. పాలిటెక్నిక్ డిప్లమా పూర్తి అయిన తర్వాత రైల్వే, ఎయిర్‌ఫోర్స్, సింగరేణి, జిడిఎల్, ఈసిఐఎల్, ఆర్ టిసి, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు ఆన్‌లైన్ ఎగ్జామ్స్ నిర్వహించబ డునని తెలిపారు. పూర్తి వివరాలకు పాల స్వర్ణలత 9000305079 సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, మందడి రమాదేవి, వీరారెడ్డి, నరాల తిరుమలరెడ్డి, సొల్లేటి ఉపేంద్రా చారి పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : రైతులు దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హనుమనాయక్ తండ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలో పెట్టి మోసపోయి గోసపడవద్దన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మద్ధతు ధరతోపాటు రూ.500 బోనస్‌ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ మణికుమార్, ఉపసర్పంచ్ కల్పన నుగ్రీ, మార్కెట్ డైరెక్టర్ అబ్దుల్ కరీం, బైరు నాగరాజు, రామసాని రమేష్ పాల్గన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాపక్షం/చండూరుః మండలంలోని పుల్లెంల గ్రామంలో శనివారం మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించడం జరిగింది. ప్రముఖ న్యాయవాది వడ్డగాని రవికుమార్ తన సొంత ఊరు ప్రజలకు సురక్షిత మైన త్రాగునీరును అందించాలనే సంకల్పంతో మందుకు వచ్చి సొంత నిధులతో పుల్లెంలలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి శనివారం గ్రామ సర్పంచ్ ముక్కాంల వెంకన్న తో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కాంల వెంకన్న, ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , మాజీ ఎంపిటిసిలు సీత యాదయ్య, దడ్డెగాని రాఘవేంద్ర నాయకులు మందడి శంకర్‌రెడ్డి, గోపిడి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రామన్నపేట : మహాత్మాజ్యోతి బాపులే గురుకుల పాఠశాల బిబినగర్‌లో చదువుకుంటున్న10వ తరగతి విద్యార్థులలో కనిపించిన మానవత్వం అందరినీ కదిలించింది. ఇటీవల తమతో కలిసి చదువుకున్న విద్యార్థినీ మునిపంపుల గ్రామానికి చెందిన మేడి లాస్య మరణించిన విషాద సంఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. పరీక్షలు పూర్తయ్యిన అనంతరం ఆ విద్యార్థినితో చదువుకున్న సహా బాలికా విద్యార్థులు అందరూ కలిసి ఆ విద్యార్థిని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుక్క వరలక్ష్మి,మేఘన,రేణు శ్రీ, బవ్య శ్రీ, ఇందు సహారా,అక్షయ,లక్ష్మీ ప్రసన్న,కీర్తి తులసి, శ్రీజ, భావన,యువదీప్తి,విందు,ప్రవళిక, తులసి, శరణ్య, దివ్య,నిహారిక, సమీరా,శివాని పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి

ప్రజాపక్షం/చండూరుః అర్హులైన పేదలందరికి అభివృద్ధి , సంక్షేమ పథకాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్వరాజు రామలింగయ్య అన్నారు. సిపిఐ ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా శనివారం చండూరు పట్టణంలో నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. చండూరు పట్టణంలో అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పార్టీ అని అలాంటి పార్టీని అక్కున చేర్చుకొని విరివిగా విరాళాలు అందించి అండగా ఉండాలని అన్నారు. చండూరు పట్టణంలో ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నల్వరాజు సతీష్ కుమార్ , మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేష్ , ఇరిగి సంజీవ, దోటి వెంకన్న, జెల్ల శ్రీను, బండమీది వెంకన్న, ఏఐవైఎఫ్ నాయకుడు గడ్డం నవీన్ , ఎఐఎస్ఎఫ్ నాయకుడు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయుడు

ప్రజాపక్షం/చిట్యాలఃు నవ సమాజాన్ని నిర్మించే శక్తి గల వారు ఉపాధ్యాయులు మాత్రమేనని, ఆ వృత్తిని ఆచరించే వారంతా ధన్యులని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. శని వారం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బచ్చుల లుకేందర్‌రెడ్డి పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర దారి ఉపాధ్యాయులని అన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుకంరి భిక్షం గౌడ్ మాట్లాడుతూ చక్కని విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించేందుకు ఉపాధ్యాయ లోకం ప్రయత్నించాలని సూచించారు. పదవీ విర మణ పొందుతున్న లుకేందర్‌రెడ్డి తాను పనిచేసిన ప్రతి చోట మంచి పేరు పొందారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాటం వెంక టేశం, పిఆర్‌టియు నాయకులు సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి, మండల విద్యాధి కారి సైదానాయక్, మాజీ సర్పంచ్ శిశుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ జాతీయ హరిత దళం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి పరిధిలోని రాయగిరి గ్రామంలోని యూనిటీ పీజీ కళాశాలలో తెలంగాణ జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో ఏకో బజార్ వేస్ట్ టు వెల్త్ హ్యాకథాన్(వ్యర్థాలను సంపదగా మార్చే ఆవిష్కరణ) 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ కాలేజీలకు చెందిన విద్యార్థులు పేపర్ క్రాఫ్ట్, హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, మట్టి విగ్రహాల తయారీ, సీడ్ బాల్ తయారీ, సలాడ్స్, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, రసాయన రహిత వస్తువులు వర్క్ షాప్‌లు నిర్వహించి విద్యార్థులు పర్యావరణహితమైన అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై ప్రయోగిక జ్ఞానం పొందడం జరిగింది. ఎకో క్లబ్ కార్యక్రమాలు విద్యార్థులలో పర్యావరణ చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది అని కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు మొదటి బహుమతి బత్తుల జ్యోతి రెండవ బహుమతి ఎం.భాగ్యమ్మ ప్రోత్సాహక బహుమతి కడారి నికిత, తాళ్లపల్లి సింధు వారికి కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమచంద్, పి.గోవర్ధన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమచంద్, పి.గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.ఎం.ఎస్. సరిత, యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డా.అంపటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/రామన్నపేట : సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రామన్నపేట సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ సమస్యల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జల్లెల పెంటయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాజరై మాట్లాడారు. రామన్నపేట పేరుకే మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని ప్రకటించుకోవడం తప్ప కనీసం పారిశుద్ధ కార్యక్రమాలు చేయడానికి కూడా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కనీసం వారానికి ఒకసారి మురికి కాలువలో బ్లీచింగ్ వేసే పరిస్థితి లేదు. అసంపూర్తిగా మురికి కాలువ నిర్మించడం వలన మురికి నీరు చేరి ఇంటి పక్కన దోమలు ఈగలు పందులకు నిలయమై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు పాల్గొన్నారు.

ఎలుగుబంటి సంచారం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలో ఎలుగుబంటి సంచారిస్తున్న ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి సమయంలో గ్రామంలోని ఓ ఇంట్లోకి ఎలుగు బంటి వచ్చి తిరుగుతూ కనిపించింది. ఉదయం గమనించిన వారు గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే గ్రామానికి చెందిన ఎలిమినేటి రవీందర్ రెడ్డి అనే రైతు పొలం వద్ద ఎలుగు బంటి సంచరిస్తునట్లు గుర్తించారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు.



గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలి

ప్రజాపక్షం/చిట్యాలఃు గర్భిణీ స్త్రీల కోసం ప్రభుత్వం అందించే పోషక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందరి గీత అన్నారు. పట్టణం లోని 1వ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం జరిగిన ఆరోగ్యలక్ష్మి కమిటి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. వేసవి కాలంలో గర్భిణీలు కావల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు బాలామృతాన్ని అందించాలని గీత సూచించారు. అలాగే మండలంలోని ఏపూర్, వట్టిమర్తి గ్రామాలలో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అపర్ణ, దాడి అరుణ, కుసుమ, డి ధనలక్ష్మి, ఎన్ హంసమ్మ, బి అరుణ, ఎ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ప్రజాపక్షం/మోటకొండూర్ : ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందిస్తూ పిల్లలకు యూనిఫాం మధ్యాహ్న భోజనం లాంటి పథకాలు ప్రభుత్వం అందిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలోనే చదివించాలని మాటూర్ సర్పంచ్ జన్నే సిద్ధులు అన్నారు. ఆయన శనివారం మాటూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం మాటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జన్నె సిద్ధులు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల మల్లేష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాపక్షం/నంస్థాన్ నారాయణపురం ఃు మండలంలోని కోతులాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు సర్పంచ్ కురుమిద్దె వినోద శ్రీనివాస్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి, కోతులాపురం నుండి చౌటుప్పల్ వరకు ఉపాధి హామీ పథకం రోడ్డు పనులను ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి కూలీల సంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పొట్ట నరసింహ, వార్డు సభ్యులు ప్రశాంత్, గడ్డం యాదగిరి, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ , ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాపక్షం/భువనగిరి : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరాన్ని భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సంబంధిత వార్డు ప్రజలందరూ ఉచిత హెల్త్ క్యాంప్ ను వినియోగించుకుని ఉచిత పరీక్షలు చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏలే భువనేశ్వరి శివకుమార్, నాజియా రెహమాన్ జహంగీర్, భోజిన శారధ ఉదయ్, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ప్రతి ఒక్కరు నిత్యం పోష కాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ రాధిక అన్నారు. పోషణ పక్వాడ కార్యక్ర మంలో భాగంగా శనివారం స్థానిక ఆలగడప అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు మణెమ్మ, సైదాబీ, అరుణ, గర్భిణీ, బాలింతలు, చిన్నా రులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డీఎం రామ్మోహన్ సహకారంతో వాసవీక్లబ్ గ్రేటర్ ఓల్డ్ టీం ప్రోగ్రాం ఛైర్మన్ మిర్యాల శత్రయ్య ఆధ్వర్యంలో పుల్లూరు సత్యనారాయణ రత్తమ్మ జ్ఞాపకార్థంగా వారి కూతుళ్లు అల్లుల్లు మాశెట్టి ఉపేందర్, రజిత, రాముల సుధాకర్, కవిత, చిదురాల శ్రీనివాస సరితలు శనివారం ప్రయాణీకులకు మజ్జి గను పంపిణి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోటే శ్వర్‌రావు, రియాజ్, ప్రోగ్రాం సభ్యులు గుండా మల్లయ్య, గొనుగుంట్ల జనార్ధన్, రంగా శ్రీనివాస్, లవ కుమార్, కుశకుమార్, వెంకన్న పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దళిత సంఘాల నాయకులు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇటీవల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని శనివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు క్యాంప్ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మా నించారు. అనంతరం ఎమ్మెల్యేకు వారు భారత రాజ్యాంగాన్ని బహూకరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హలో ఉద్యమకారుడా చలో తార్నాక

ప్రజాపక్షం/రామన్నపేట : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్‌కె చాంద్ ఆధ్వ ర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు రామన్నపేట మండలం నుంచి సమావేశమై బయలుదే రినారు. కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్, మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి ఇమామ్ (బోగారం మాజీ ఉపసర్పంచ్), ఉద్యమకా రుల ఫోరం రాష్ట్ర నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

యూటర్న్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని సాగర్ రోడ్డు వద్ద హనుమాన్‌పేట సాయిబాబా గుడి ఆర్చి, ఎల్ఐసీ ముందు యూటర్న్ ఏర్పాటు చేయాలని 21, 22, 23, 24 వార్డుల కౌన్సిలర్లు పద్మశెట్టి లక్ష్మీ కోటే శ్వర్‌రావు, వెలుగు ఇందిరానాగరాజు, తిరంశెట్టి కోటి, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్‌లు శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధాబాలకృష్ణ, వైస్ ఛైర్ పర్సన్ గుడిపాటి శిరీషనవీన్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌లకు వినతిపత్రం అందించి మాట్లాడారు. హనుమాన్‌పేట, వాసవినగర్, కూర్చొన్న బొమ్మ, అశోకనగర్, శివాజీనగర్, రైల్వేస్టేషన్, నాగార్జునన గర్, రెడ్డికాలనీ, సాయినగర్, బైపాస్ ఏరియాలకు యూటర్న్ డైవర్షన్ చాలా ముఖ్యమన్నారు. కావునా ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రజాప్రతినిధులు, అధికారులు యూటర్న్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చిలుకూరి రమాశ్యామ్, గౌరు దయా కర్, కూరాపాటి సాంబశివరావు, పాపారావు, పెండ్యాల పద్మ, కొంగరి కిరణ్, కడియం సైదులు, పాలేటి వంశీ, కుప్పాల సుబ్బారావు, మేడి నవీన్, మేకల రవి, మండడి మధు, నల్ల యాదయ్య, తొండపు బాబులు పాల్గొన్నారు.

అమ్మనబోలు విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/మోటకొండూర్ : మోటకొండూరు మండలంలోని అమ్మనబోలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాల నుంచి మొత్తం 8 మంది విద్యా ర్థులు గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా 7గురు విద్యా ర్థులు అక్షిత, దివ్య, భార్గవి, పార్థ, మణి తేజ్, హేమంత్, జయప్రకాశ్‌లు సీట్లు సాధించారు.పాఠశా లలో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, నియమిత పునరావృత తరగతులు, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలు ఈ ఫలితాలకు బలంగా దోహదపడ్డాయని ప్రధానోపాధ్యాయులు కే సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎఎపిసి ఛైర్ పర్సన్ బీస భార్గవి, గ్రామ సర్పంచ్ మామిడాల నర్స మ్మ మల్లయ్య, ఉప సర్పంచ్ కోల క్రిష్ణ, దాతలు బీస కృష్ణంరాజు, నల్లమాస విశ్వనాథం, శీల బాలకృష్ణ అలాగే ఉపాధ్యాయులు పరమేశ్వర్,అనూరాధ, అం గన్వాడీ టీచర్లు సిద్ధమ్మ,భాగ్యలక్ష్మి , విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ధర్నాలను జయప్రదం చేయాలి

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 20, 21 తేదీలలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంపిడిఓ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య పిలుపునిచ్చారు. శని వారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహా రెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వివి జీవంజి పేరుతో కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. పాత పద్ధ తిలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మట్టిపల్లి సైదులు, పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం, పోసనబో యిన హుస్సేన్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాపక్షం/నూతనకల్ : మండల కేంద్రంలోని నాగా ర్జున ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో మెమోంటోలు, సర్టిఫికెట్స్‌ను అందజేశారు. విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు వేసిన వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకు న్నాయి. సంవత్సరాంతం అన్ని రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు మారగాని విజయలక్ష్మి , ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మొగుళ్ల వెంకటనారాయణ, బిక్కి రామన్న, మహ్మద్ మతిన్ పాల్గొన్నారు.

తేమ లేకుండా చూడాలి

ప్రజాపక్షం/అర్వపల్లి : కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకవచ్చేటప్పుడు తేమ శాతం లేకుం డా చూసుకోవాలని తహశీల్దార్ బి. శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని ఉయ్యాల వాడ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభోత్సవం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాశం కరుణ భాస్కర్ రెడ్డి, కోటమర్తి మేనక వెంకట్, ఏపిఎం రాంబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బొడ్డు స్వప్న, సిసిలు యాదగిరి, నాగార్జున పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందించే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డా. పుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పిహెచ్‌సి పరిధిలోని గాజీ నగర్ గ్రామంలో నిర్వహించిన ఏఐటిబి ఎక్స్‌రే మిషన్ ద్వారా ప్రజలకు నిర్వహించిన టిబి లక్షణాల పరీక్షలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకు న్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు వడ దెబ్బపై అవగాహన కల్పించి వైద్య సదుపాయాలను అందించాలని సూచించారు. ఈకా ర్యక్రమంలో జిల్లా టిబి అధికారి డా. కళ్యాణ్‌చక్రవర్తి, డిప్యూటి డిఎంహెచ్‌వో డా. రాహుల్, వైద్యాధికారిని డా. ఉషారాణి, సిహె చ్‌వో సుగుణభాయి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని మండల పరిధిలోని పెండ్లిపాకల మండల ప్రజా పరి షత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సతీష్ విద్యా ర్థుల తల్లిదండ్రులను కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా పెండ్లిపాకల గ్రామంలో శనివారం విద్యా ర్థులు, తల్లిదండ్రులతో కలిసి బడి బాట ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం సదుపాయం కలదని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే వివిధ సౌకర్యాలను ఇంటింటికి వెళ్లి విద్యా ర్థులు తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో పెండ్లిపాకల సర్పంచ్ బోయిన శేఖర్ యాదవ్, ఉపాధ్యాయురాలు మానస, విద్యార్థుల వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పోషణ పక్వాడ

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని కొల్‌ముంతల్‌ప హాడ్, హైనగుండ్ల తండాలలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమం అంగన్‌వాడీ సిబ్బంది నిర్వహించారు. సూపర్‌వైజర్ అబ్బనబోయిన వరలక్ష్మీ మాట్లాడుతూ చిరుధా న్యాలు తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని గర్భిణీలు, బాలింతలకు సూచించారు. పోషక ఆహారం, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బొడ్డుపల్లి విజయ, సుజాత, సుశీల, ఫరంగిని, బాలి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో ఎం జి యు ప్రధాన గేటు వ ద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శనివారం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేష్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/దేవరకొండ; ప్రభుత్వ ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి అన్నారు. శనివారం దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఏవో రవికుమార్, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

గడియారం అందజేత

ప్రజాపక్షం/డిండి; నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి(డిండి) శాఖ గ్రంథాలయానికి జ్ఞాన వికాస భారతి స్వచ్ఛంద సంస్థ శనివారం గోడ గడియారాన్ని విరాళంగా అందజేశారు. ఏఈ శ్రీజ ఆర్థిక సహకారంతో జ్ఞాన వికాస భారతి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మాచారి ఈ గడియారాన్ని గ్రంథాలయం అసిస్టెంట్ ఎండి. మహమ్మద్ ఖాన్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో డా. ద్రోణాచారి, ముమ్మడి రమేష్, బాసిత్, సత్తయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గౌతమ్, ఇరమయ్య తదితరులు పాల్గొన్నారు.

అలుముకున్న పచ్చదనం

ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిళ్లాపురం, కాట్రవత్ తండాలకు వెళ్లే రహదారికి ఇరువైపుల పచ్చదనంతో చెట్లు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. ఒక పక్క భానుడి భగ భగల నడుమ రహదారి వెంట పచ్చదనంతో నిండిపోయి ఆహ్లాద కరమైన వాతావరణాన్ని నెలకొల్పడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎండలు మండుతుండ డంతో కొద్ది సేపు వాహనాలను ఆపుకొని ప్రయాణికులు చెట్ల కింద కుర్చోని సేద తీరుతున్నారు.

రోడ్డు భద్రత ,సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాపక్షం/చండూరు /గట్టుప్పలు: 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో అరైవ్ అలైన్ నినాదంతో గట్టుప్పల ఎస్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రయాణికులకు రోడ్డు భద్రతపై ,సైబర్ నేరాలపైన ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత .సైబర్ నేరాలపై ప్రజలకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన హెల్మెంట్ వాడక గురించి , వైనర్‌లు డ్రైవింగ్ చేస్తే తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

ః జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ః టిహబ్ నందు మెరుగైన, నాణ్యమైన రక్త పరీక్షల నిర్వహణ, ఖచ్చిత మైన ఫలితాలు సమయానుసారం రావటం, నివేదికలు అందజేయడం కోసం అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిహబ్ సేవల గురించి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిజిహెచ్ సూర్యాపేట, ఏహెచ్ కోదాడ, పిహెచ్‌సి నేరేడుచర్ల, పిహెచ్‌సి గరిడేపల్లి ప్రాంతాల పరిధిలో సేకరించిన రక్త నమూనాలు ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయన్నారు. దీనికి గల కారణాల సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. టిహబ్ ప్రభావంతముగా నడిపించుటకు కావల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలన్నారు. ప్రతి రోజు టిహబ్ ద్వారా 1500 మంది లబ్ధిదారులకు 5500 పైబడి వివిధ రకాల రక్త పరీక్ష ఫలితాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేసంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పెండెం వెంకటరమణ, ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ భట్, బయోకెమిస్ట్రీ, ఫెథోలోజి, మైక్రో బయాలజీ విభాగాల అధిపతులు డాక్టర్ పావని కిర్మణయి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ తరుణ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ జి. ప్రసిద్ధ్, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ మనీషా, డిపిఓ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతను పాటించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రజా, పాలన, 99 ప్రణాళికలో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో టూ టౌన్ పోలీస్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గడియారం సెంటర్లో వాహనదారులకు ప్రత్యేక సూచనల తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రమాదం ఎప్పుడు వస్తుందో తెలియదని జాగ్రత్తే ప్రాణరక్షణ అని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత పాటించాలని సూచించారు. టూ టౌన్ ఎస్సై సైదులు మాట్లాడుతూ ఆటో, టాక్సీ డ్రైవర్లు, బైక్ రైడర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాట్లు చేస్తున్నామనిజీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు దాటే నియమాలపై ప్రజలకు డెమో ద్వారా వివరించామని తెలిపారు.విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు హెల్మెట్ సందేశం చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై విజయభాయి, పోలీసులు, వాహనదారులు, పాదా చారులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలింతలు బలవర్ధక ఆహారం తీసుకోవాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ః బాలింతలు, చిన్న పిల్లలు పౌష్టికాహారం తీసుకుంటేనే బలంగా, ఆరోగ్యంగా ఉంటారని, అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పాలు, గుడ్లు, బాలామృతం అందరూ తీసుకోవాలని 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. పోషణ అభియాన్‌లో భాగంగా వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల్లో, బాలింతల్లో పౌష్టికాహార లోపం లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రక్తహీనత దగ్గకుండా ఉండేందుకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అంగన్‌వాడీ టీచర్లు వారికి దీనిని సక్రమంగా అందేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి, టీచర్లు నాగలక్ష్మి, అనంతలక్ష్మి, ఏఎన్ఎం శాంతకుమారి, ఆశవర్కర్ శ్రీలత, ఆర్‌పి మంత్రాల పద్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాపక్షం/చివ్వెంల ః రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని వల్లభాపురం గ్రామ శివారు 65వ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్ఐ వి. మహేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం కోదాడలోని తిలక్‌నగర్‌కు చెందిన షేక్ మస్తాన్ (58) తొండ తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో గ్రామపాలన అధికారి (జిపిఓ)గా విధులు నిర్వహిస్తున్నారు. సాయంత్రం విధులు ముగించుకొని హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ నంబర్ టిఎస్29 ఎన్ 6303పై కోదాడకు వెళ్తుండగా వల్లభాపురం గ్రామ శివారుకు చేరుకోగానే సూర్యాపేట నుండి రాంగ్‌రూట్‌లో అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ట్రాక్టర్ టిఎస్29 టిఏ 9589, ట్రాలీ నంబర్ టిఎస్29 టిఏ 9530 బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన తలకు, ఛాతికి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు షేక్ హఫీజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గులాబీలతో వాహనదారులకు స్వాగతం

ప్రజాపక్షం/అర్వపల్లి ః వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టులు ధరించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని అర్వపల్లి ఎస్ఐ ఈట సైదులు అన్నారు. శనివారం అర్వపల్లి వై జంక్షన్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులను, కారులో సీటు బెల్టు ధరించిన డ్రైవర్లకు తన సిబ్బందితో కలిసి గులాబీలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధించే ఫైన్‌ల కోసం కాకుండా తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవడానికి హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుధీర్ కుమార్, రవి కుమార్, శ్రీను, రమణ, గోపయ్య, కృష్ణ, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

రోగనిరోధక శక్తిని పెంపొందిస్తున్న యోగా

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: మనిషి దైనందిన జీవితంలో ఎన్నోఒడిదుడుకులు, ఒత్తిళ్లకు గురిఅయ్యి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోవడంతో వివిధ వ్యాధులబారినపడుతు తమ ప్రాణాలను కోల్పోతున్నారని యోగ గురూజీ ఊట్కూరి నాగేశ్వరరావు పేర్కొంటున్నారు. ఈ వ్యాధుల నుండి ఉపశమనం పొందాలంటే ప్రతిరోజు యోగ సాధన, వ్యాయామం, చేయాలని వైద్య నిపుణులు సైతం సూచిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొంతమంది యువకులు, చిన్నారులు, వృద్ధులు, మహిళలు యోగాసనాలు, వ్యాయము,వాకింగ్ చేస్తున్నారని శారీరక శ్రమ లేని వారికి యోగాసనాలు ఎంతో ఉపయోగకరం అని యోగ గురువులు చెబుతున్నారని అన్నారు. ఇలాంటి మానసిక ఒత్తిడి, ఆందోళన కారణంగా బీపీ, షుగర్, థైరాయిడ్, ఉబకాయం, అస్తమా, పార్శనొప్పి, నరాల బలహీ నత లాంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారని వెల్లడించారు.

ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సెన్సస్ 2027మొదటి దశకు సంబంధించి ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు శనివారం శిక్షణ తరగతులు ప్రారంభం కావడం జరిగింది. ఇందులో భాగంగా గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి బ్యాచ్‌కు శిక్షణ తరగతులను మండల ఇంచార్జీ ఆఫీసర్ తహశీల్దార్ హరికృష్ణ ప్రారంభించడం జరిగింది. ఈనెల 18 నుండి 21వ తేది వరకు మాస్టర్ ట్రైనర్ వస్తాకొండూరు స్కూల్ అసిస్టెంట్ జంపాల రాజు, మోత్కుర్ స్కూల్ అసిస్టెంట్ సుధాకర్ ల ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిహెచ్ఎస్ హడ్మాస్టర్ చంద్రకళ, సెన్సస్ కో ఆర్డినేటర్ ఎంపిఎస్‌వోశ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ ః వేధింపులు తాళలేక ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అనంతారం ఎక్స్ రోడ్డులో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ (35) గత 5 సంవత్సరాలుగా హైదరాబాద్‌లో శ్రీనివాస్ సిమెంట్ అండ్ ఐరన్ షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేశాడు. అక్కడ ఆర్థిక లావాదేవిల విషయంలో షాపు యజమాని సుందరి కోటేశ్వర్‌రావు, హాజీ పటేల్‌ల తరచూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఇదే విషయం తన ఇంట్లో వారందరికి చెప్పుకొని బాధపడ్డ ఆయన శుక్రవారం ఉదయం 5 గంటలకు ఇంటి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్నానని చెప్పి బయలుదేరాడు. శనివారం అనంతారం ఎక్స్ రోడ్డు వద్ద గల షేక్ యాకూబ్ వ్యవసాయ భూమి వద్ద ఉన్న వేప చెట్టుకు ప్లాస్టిక్ బస్తా తాడుతో ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న షేక్ లతీఫ్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) ః మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు శనివారం ప్రారంభించారు. మండలంలోని కాల్వపల్లి, మురిపిరాల, మోగుగుంట, రేగులకుంట, పల్లె పహాడ్, ఉప్పలపహాడ్ గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అంబోజు దానమ్మ, వనజ, సుంకరి మంజుల, కట్టెకోల సుశీల, సోలిపురం ఎల్లారెడ్డి, ఏపిఎం పాల్గొన్నారు.

కో-ఆప్షన్ మెంబర్ ఎన్నికకు ముగ్గురు దరఖాస్తు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ నలుగురు సభ్యులను ఈనెల 27న జరగనున్న ఎన్నికకు శనివారం మరో ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు. మైనార్టీ కోటా కింద మహమ్మద్ అబ్దుల్ ఫహీమ్, అబ్దుల్ కలీమ్, జనరల్ కోటా కింద పర్శనబోయిన సంతోష్ తమ దరఖాస్తులను ఎన్నికల అధికారికి, మేనేజర్ జి.జ్ఞానేశ్వరికి అందించారు. శుక్రవారం ఒకరు, శనివారం ముగ్గురు దరఖాస్తు చేసుకున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మూసీ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రూరల్ పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలోని కాల్వపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాల్వపల్లితండాకు చెందిన కల్లెం ఎల్లయ్య అనే వ్యక్తి గ్రామ శివారులోని మూసీ వాగులో నుంచి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తునాడన్న సమాచారం మేరకు దాడి చేసి ట్రాక్టర్‌ను పట్టుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించి నిందితుడు ఎల్లయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/నకిరేకల్: మండలంలోని తాటికల్ గ్రామం మీదుగా వెళ్లే 565 జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బంటు రవి జిల్లా అడిషనల్ ఎస్పి రమేష్ కు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు, స్పీడు లిమిట్ కెమెరాలు లేక పోవడంతో ప్రమాదాలు అధికమవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హైవే యాక్సిడెంట్స్ కంట్రోలర్ సిఐ అంజయ్య,గ్రామ కార్యదర్శి రవీంద్రాచారి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పని పరిశీలన

ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పని ప్రదేశాన్ని డిఆర్డిఓ నాగిరెడ్డి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలకు తగు సూచనలు చేసి, ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలు త్వరగా పనికి వచ్చేలాగా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనిప్రదేశంలో కూలీలకు ఏర్పాటుచేసే సౌకర్యాలు కొనసాగించాలని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ గీతారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

కరాటే ఇండియా సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ బ్రోచర్‌ను ఈ నెల 17వ తేదీన కరాటే లెజెండ్ హన్షీ డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో ఇలాంటి క్యాంపులు నిర్వహిస్తూ మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రతి ఒక్కరికీ అందించాలనే ప్రయత్నం అభినందనీయమన్నారు. విద్యార్థులు, యువత ఈ వేసవి సెలవుల్లో కొంత సమయాన్ని మార్షల్ ఆర్ట్స్ అభ్యాసానికి కేటాయించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏడాది సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్న షావలిన్ షోటోఖాన్ సంస్థను అభినందించారు.బ్లాక్ బెల్ట్ 7వ డాన్, ఇండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ ద్వారా అందరికీ

మార్షల్ ఆర్ట్స్ విద్యను అందించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎక్కువ మంది విద్యార్థులు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.ఏప్రిల్ 23 నుంచి జూన్ 2 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 98495 28349సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

వీశాట్ 2026 ఫేజ్ 1 ఫలితాలు విడుదల

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గరలోని దేశ్ముఖి సమీపంలోని విజ్ఞాన్ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్లలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చరల్, ఫార్మాడీ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన వీశాట్2026 ఫేజ్ 1 ఏడాది అనూహ్య స్పందన లభించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా వీశాట్2026 ఫేజ్1 ప్రవేశ పరీక్ష ఫలితాలను శనివారం ఆయన విడుదల చేశారు. ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి 61000 విద్యార్థులు వీశాట్కు హాజరైనట్లు చెప్పారు. పరీక్షకు హాజరైన విద్యార్థులలో 42000 మంది వర్సిటీలో అడ్మిషన్ పొందుటకు అర్హత సాధించారని వెల్లడించారు. వీశాట్లో 1 నుంచి 50 లోపు ర్యాంకులు సాధించిన వారికి 50% స్కాలర్షిప్, 51 నుంచి 200లోపు ర్యాంకులు సాధించిన వారికి 25% స్కాలర్షిప్, 201

నుంచి 2000లోపు ర్యాంకులు సాధించిన వారికి 10% స్కాలర్షిప్పు నాలుగు సంవత్సరాల పాటు అందజేస్తామని వెల్లడించారు. వీశాట్2026 ర్యాంకులతో పాటు జేఈఈ మెయిన్స్ ఫలితాలు, ఎంసెట్ ర్యాంకులు, ఇంటర్మీడియట్ మార్కులను కూడా పరిగణలోనికి తీసుకుంటామని పేర్కొన్నారు. ఇంటర్లో 970కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50% స్కాలర్షిప్, 950 నుంచి 969 మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కాలర్షిప్స్, 920 నుంచి 949 మార్కులు సాధించిన విద్యార్థులకు 10% స్కాలర్షిప్ అందజేస్తామని తెలియజేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : మండలంలోని నల్ల బండగూడెంలో గల పోరస్ ఫ్యాక్టరీ నందు 2026 అగ్ని భద్రత వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి డాక్టర్ కె. బాబు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అగ్ని భద్రతపై అవగాహన పెంచుకోవాలని, అలాగే ప్లాంట్ సెక్యూరిటి బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్, కార్మికులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్ కోసం వినతి

ప్రజాపక్షం/అడ్డగూడూరు : మండలంలోని వెల్దేవి గ్రామం నుండి హైదరాబాద్ ఉప్పల్ వరకు ఆర్టిసి నైట్ బస్సు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని శనివారం యాదాద్రి భువనగిరి ఆర్టిసి ఆసి స్టెంట్ మేనేజర్‌ని కలిసి వారికి వినతి పత్రం అందజేసి వెంటనే వెల్దేవి గ్రామానికి బస్సు మంజూరు చేయాలని కోరిన వెల్దేవి గ్రామ సర్పంచ్ రాచకొండ రమేష్ గౌడ్ వారితోపాటు వార్డ్ నెంబర్ బోడ యాదగిరి, అజీంపేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మగోని సైదులు పాల్గొన్నారు.

డిలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డిలిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద ఎంసీపీఐయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసీపీ ఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హడావుడిగా ప్రవేశపెట్టిన మహిళా రిజర్వషన్ బిల్లును లింకు పెట్టుకోని నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పెంచుకోని 2029 ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలకు పార్లమెంట్‌లో అడ్డుకట్ట పడిందన్నారు. 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ సీట్లు దక్షిణ భారతదేశంలో పెంచాలని అన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, శేఖర్, గురవయ్య, శ్రీనునాయక్, సురేష్,సైదులు పాల్గొన్నారు.

మహేష్ మృతి పార్టీకి తీరనిలోటు

ప్రజాపక్షం/నూతనకల్ : మండలంలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన పంతంగి మహేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో స్థానిక సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్, గుగులోత్ కృష్ణా నాయక్, మట్టపల్లి గంగయ్య, తండు రేణుక శ్రీనివాస్, పల్స లింగయ్య పాల్గొన్నారు.

ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశం

ప్రజాపక్షం/తిప్పర్తి : స్థానిక సబ్ మార్కెట్ యార్డ్‌లోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ ఆర్‌డిఓ ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అశోక్‌రెడ్డి శనివారం సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.మార్కెట్‌లో మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ధాన్యం కొనుగోలులో అనవసరంగా కొర్రీలు పెట్టొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాచకొండ రామకృష్ణ, పలు రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు

ప్రజాపక్షం/తుర్కపల్లి : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో ఐదు వారాలు పనిచేసిన రోజుకు ఎంత కూలీ వస్తుందో తెలియని అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి, సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోత రాజు జహంగీర్, మండల కన్వీనర్ తూటి వెంకటేశం రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య పాల్గొన్నారు.

అప్రమత్తతే ఆయుధం

ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్ జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం అగ్ని ప్రమాదాల నివారణలో అప్రమత్తతను మరింత బలోపేతం చేసుకుంది. జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం అగ్నిమాపక మాక్ డ్రిల్ సమర్థంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, ఎస్ పీఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డీఐజీ మాధవరావు మార్గదర్శకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఫైర్ సర్వీసెస్ వీక్2026 లో భాగంగా నిర్వహించబడిందని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్99 లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ విన్యాసం,అత్యవసర పరిస్థితుల్లో స్పందన సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈలు రఘురాం, రామకృష్ణారెడ్డి, డీఈలు,ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ ప్రతాప్ నాయుడు,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు కృషి

ప్రజాపక్షం/బీబీనగర్ : క్షయవ్యాధి నివారణ కోసం కృషి చేయాలని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రగతి ప్రణాళిక ప్రజాపాలన భాగంగా ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి నివారణ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజా సంక్షేమ కోసం కృషి చేయాలని, సమయపాలన పాటించి ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిని మౌనిక రెడ్డి డాక్టర్ పావని, సూపర్వైజర్లు ప్రభాకర్, శాంతి కుమారి, పద్మజ, వసంత పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/నాంపల్లి : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు,శనివారము తహసిల్దార్ గుగులోతు దేవా సింగ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.మండలంలోని 32 గ్రామపంచాయతీలకు చెందిన అర్హులైన మహిళలకు ఆయా గ్రామాల సర్పంచుల చేత 130 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య ఆకిటి మహేష్ ,ఏఎంసీ డైరెక్టర్ కందికట్ట వెంకటయ్య సర్పంచి కలకొండ దుర్గయ్య,జంపాల లక్ష్మి సైదులు,చంద్ నాయక్,నేతాళ్ళ కోండల్ ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోషకాహారం నుంచి సైబర్ భద్రత వరకు అవగాహన శిబిరం

ప్రజాపక్షం/నందికొండ:నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో పోషణ పక్వాడా కార్యక్రమం సందర్భంగా శనివారం పౌష్టికాహార అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మానస స్వర్ణ,5వ వార్డు కౌన్సిలర్ పయర్ధ బాబురావు,ఇతర కౌన్సిలర్లు ఆధ్వర్యం వహించారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి పూర్వ ప్రాథమిక విద్య, ఆటలుపాటల ప్రాధాన్యం, తల్లిశిశు పోషణ అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

విపక్షాల దిష్టిబొమ్మ దహనం

ప్రజాపక్షం/చండూరుః పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీ లిమిటేషన్ ,మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వని కాంగ్రేస్ ,ఇండియా కూటమి దిష్టిబొమ్మను శనివారం చండూరు చౌరస్తాలో బిజెపి శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీ లిమిటేషన్ ,మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వకపోవడం ఇండియా కూటమికి సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు , బిజెపి జిల్లా నాయకులు అన్నెపర్తి యదగిరి , భూతరాజు శ్రీహరి, పల్లపు స్వామి, ఆవుల అశోక్ , పడ్సనబోయిన శ్రీను, సోమ శంకర్, తడకమళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

ప్రజాపక్షం/నకిరేకల్ : పార్లమెంటులో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించినందుకు నిరసిస్తూ ఆపార్టీ దిష్టిబొమ్మను శనివారం బిజెపి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడారు.ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,ఎస్సి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జాని,జిల్లా కౌన్సిల్ సభ్యులు చెనగాని రాములు,సీనియర్ నాయకులు యానాల శంకర్ రెడ్డి,పట్టణ మాజీ అధ్యక్షులు పల్స శ్రీను,యానాల శ్రీనివాస్ రెడ్డి,పందాల సైదులు పాల్గొన్నారు.

సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే "సంక్షేమ వారోత్సవం" కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు ప్రతిరోజు ప్రత్యేక షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో క్విజ్, డిబేట్, డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పెయింటింగ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 20న కిచెన్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించాలని ఆదేశించారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతుల అంచనాలను సోమవారం లోపు సమర్పించాలని, సోలార్ ఏర్పాటు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ,మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్ సి ఓ లు, తదితరులు హాజరయ్యారు.

చలివేంద్రాలను ఏర్పాటు చేసి పట్టణ ప్రజల దహార్తిని తీర్చాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పట్టణంలోని ప్రధాన కూడాళీలలో చలివేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. వేసవి ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు, ఆదాయ అభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ఇంజినీరింగ్, రెవెన్యూ, శానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ఓపెన్ జిమ్‌లను గుర్తించి మరమ్మతులు,ఆయిలింగ్,గ్రీసింగ్,బోల్ట్ ఫిట్టింగ్ తదితర పనులు చేపట్టి వారం రోజుల్లో ప్రజల వినియోగానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి ఆస్తిపన్నుపై 5 శాతం రిబేట్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా వార్డు అధికారులు ప్రజలను ప్రోత్సహించాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రాములు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. అశోక్,కార్తీక్,అసిస్టెంట్ ఇంజనీర్లు దిలీప్, అసీం బాబా, ప్రవీణ్, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి పాల్గొన్నారు.

పిల్లలందరినీ అంగన్‌వాడీలో చేర్పించాలి

ప్రజాపక్షం/నకిరేకల్: గ్రామంలోని పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎన్.భవాని కోరారు. శనివారం నకిరేకల్ మండలంలోని నెల్లిబండ గ్రామంలో పోషణ్ పక్వాడ సందర్భంగా పోషణ పక్షం,గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సిహెచ్. సుభాషిణి,ఆయా బి.వెంకటమ్మ, ఏఎన్ఎం లత,రేణుక,ఆశా వర్కర్ జి.ప్రమీల,గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నాంపల్లి :చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అంగన్వాడి విద్య అసలైన పునాది అని సుంకిశాల అంగన్వాడీ టీచర్ యడమ సుమతమ్మ అన్నారు.శనివారం మండలంలోని సుంకిశాల అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు.బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారము గర్భిణీలు, బాలింతలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు,పిల్లలు,గ్రామ పెద్దలు అయలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/నాంపల్లి : చిరుధాన్యాలతో అధిక పోషకాలు లభ్యమవుతాయని అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన తెలిపారు. శనివారం మండలంలోని పక్కీర్ పురం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. చిరు ధాన్యాలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించే విధానాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్ డి.స్వర్ణ,ఏఎన్ఎం విజయ, హెల్త్ డిపార్ట్మెంట్ ప్రశాంతి,గ్రామపంచాయతీ కార్యదర్శి,సుధాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హిమామ్,తల్లితండ్రులు, గర్భిణీస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

హెడ్‌కుక్‌ను దూషించిన మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్

విధులకు అడ్డుకొని ఎండలో నిలబెట్టడంతో స్పృహ తప్పి పడిపోయిన వైనం
చికిత్స కోసం ఆసుపత్రికి తరలింపు

ప్రజాపక్షం/తుంగతుర్తి : మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమారెడ్డి హెడ్ కుక్ షేక్ మదార్ బీని చెప్పకోలేని భాషలో తిట్టడంతో పాటు మరుసటి రోజైన శనివారం విధుల్లోకి వెళ్ళగా రాకుండా అడ్డుకొని ఎండలో నిలబెట్టడంతో కళ్ళు తిరిగి పడిపోయింది. దీంతో ఆమెను హుటాహుటిన చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుప్రతికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుప్రతికి 108లో తరలించారు. హెడ్ కుక్ మదార్‌బీని దూషించి అవమానపర్చడంతోపాటు విధులకు రాకుండా అడ్డుకున్న ప్రిన్సిపాల్ ఉమారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టర్ కూడా స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాపక్షం/నకిరేకల్ : శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామానికి చెందిన మొట్టు ఉత్తరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండగా వారి చికిత్స నిమిత్తం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరు అయింది.ఈ చెక్కును శనివారం బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చెర్మన్ పూజర్ల శంభయ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న,కొండ వెంకన్న, షేక్ జహంగీర్ పాల్గొన్నారు.

న్యూ విజన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/నకిరేకల్ : నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ కాంటెస్ట్ లో తమ పాఠశాలకు చెందిన 31మంది విద్యార్థులు ప్రశంశా ప్రతాలు, బహుమతులు గెలుపొందారని న్యూ విజన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.అశోక్ కుమార్ తెలిపారు.పాఠశాలకు చెందిన 8వ, 9వ తరగతుల విద్యార్థులు నాలుగు గ్రూపులుగా విడి పోయి 4నెలలపాటు స్పేస్ కాంటెస్ట్ లో నాలుగు ప్రాజెక్టులపై చేసిన రీసెర్చ్ ను నాసాకు పంపించారని తెలిపారు. వివిధ అంశాలలో రీసెర్చ్ చేసిన 31మంది విద్యార్థులు నాసా సత్కరించినట్లు తెలిపారు. కాంటెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

జనన గణన శిక్షణ శిబిరం ప్రారంభం

ప్రజాపక్షం/తుర్కపల్లి : మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారంనాడు జనన, గణన శిక్షణ శిబిరాన్ని స్థానిక తహశీల్దార్ రవికుమార్ ప్రారంభించారు. వారితో పాటుగా ఎంఈఓ, ట్రైనర్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజాపక్షం/రామన్నపేట :రామన్నపేట పట్టణ కేంద్రంలో శనివారం బిఎల్ఎ టు బూతు లెవెల్ అసిస్టెంట్ బిజెపి మండల కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య, మండల ఇంచార్జ్ కొరివి శంకర్ హాజరు కావడం జరిగింది. వీరిరువురూ మాట్లాడుతూ వచ్చేవారం 25వ తారీకు కట్టంగూరు మండలంలో జరగబోయే బిఎల్ఎ టు నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, సీనియర్ నాయకులు దోగ్వర్తి సుభాష్, కట్ట యాదయ్య, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అక్కినపల్లి సైదులు, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, గజ్జల రాము, కార్యదర్శి సంజీవ పాల్గొన్నారు.